ప్రజాశక్తి
మంగళవారం 24 జనవరి 2023 5
పార్వతీపురం మన్యం

2.20లక్షల టన్నుల చెరకు క్రషింగ్

ప్రజాశక్తి - సీతానగరం

విజయనగరం జిల్లా రేగిడి మండలం సంకిలిలో గల షుగర్ ఫ్యాక్టరీ గతేడాది నవంబర్ 19 నుంచి జనవరి 23 వరకు 2లక్షల 20 టన్నులు చెరుకును క్రసింగ్ చేసినట్లు ఫ్యాక్టరీ ఎజిఎం అప్పారావు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనవరి 15 వరకు రూ.15 కోట్ల ఐదు లక్షల చెరుకు బిల్లులను రైతులకు అందజేశామన్నారు. ఇంకా మూడు లక్షల 35 లక్షల టన్నులు క్రసింగ్ చేయాల్సి ఉందని అన్నారు. ఎన్‌సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఇప్పటివరకు 49వేల టన్నుల చెరుకు క్రసింగ్ జరిగిందన్నాను. లక్షా పది టన్నుల క్రస్సింగ్‌కు ముందు లక్ష్యం తీసుకున్నామన్నారు. అలాగే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 10వేల టన్నుల చెరుకు క్రషింగ్ అయ్యిందని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎంపిపి బి.రమణమ్మ, శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

నేడు శంబర సిరిమానోత్సవం

- 850 మందితో పోలీసు బందోబస్తు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, డిఐజి
- ఘనంగా తొలేళ్ల ఉత్సవం

సిద్ధం చేసిన సిరిమాను

ప్రజాశక్తి -మక్కువ

ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవతగా పేరొందిన శంబర పోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవం సంబరం మంగళవారం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు సినిమానోత్సవం ప్రారంభం కానుంది. జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సిరిమానును ఈ ఏడాది పూజారి జన్ని పేకాపు రామారావు అధిరోహించనున్నారు

ఘనంగా తొలేళ్ల ఉత్సవం

పోలమాంబ అమ్మవారికి సోమవారం రాత్రి ఘనంగా తొలేళ్ల ఉత్సవం నిర్వహించారు. అమ్మవారిని చదురు గుడి నుంచి పాల జంగడ ఘటాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం చావిడి వీధిలోని చదురుగుడి వద్ద అమ్మ వారిని ఉంచారు. గ్రామంలోని రైతులంతా ధాన్యం రాసిగా పోసిన తర్వాత అమ్మవారితో ఆ రాశులను తొక్కిస్తారు. ఆ తర్వాత గ్రామంలోని రైతులంతా వారు తెచ్చిన ధాన్యం ఇంటికి తీసుకెళ్లి భద్రపరచుకుంటారు. పంట పొలాల్లో వాటిని రైతులు చల్లుకొని వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. ఇలా చేస్తే రైతులకు మంచి జరుగుతుందని విశ్వసిస్తారు.

మన్యం పండగకు మంచిపేరు రావాలి : కలెక్టర్

శంబర పోలమాంబ జాతరకు వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, మన్యం జిల్లాలో పెద్దజాతర అయినందున జిల్లాకు పేరు తేవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. సోమవారం రాత్రి ఆయన పోలమాంబను దర్శించుకున్నారు. అనంతరం జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా మెడికల్ క్యాంపును సందర్శించి అవసరమైన మందులు ఉన్నవీ, లేనవీ వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎఎస్‌పి దిలీప్‌కుమార్‌తో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. క్యూలైన్ల వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఇఒ రాధాకృష్ణకు సూచించారు. అవసరమైతే జనరేటర్లను ఎక్కువగా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బందుల్లేకుండా సరఫరా చేయాలన్నారు. సిసి కెమెరాలను పరిశీలించారు. డ్రోన్ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ హేమలత, డిఎస్‌పి సుభాష్, దేవాదాయశాఖ డిసి సుజాత, పలువురు అధికారులు ఉన్నారు.

విశాఖ రేంజ్ డిఐజి సందర్శన

విశాఖరేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ అమ్మవారిని దర్శించుకొని జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జాతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. క్యూలైన్లను, సిరిమాను తిరిగే వీధులన్నింటినీ పరిశీలించారు. పోలీసు బందోబస్తును 700 నుంచి 850మందికి పెంచాలని సూచించారు. అలాగే ప్రసాదం కౌంటర్ వద్ద తొక్కిసలాట జరగకుండా ఎస్ఐ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలన్నారు. మన్యం జిల్లా ఏర్పడి మొట్టమొదటి సరిగా పెద్ద జాతర నిర్వహించడం ద్వారా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పోలీసు అధికారులకు సూచించారు. సిరిమాను సామర్థ్యం తదితర అంశాలపై ఇఒ రాధాకృష్ణ డిఐజికి వివరించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి దిలీప్ కిరణ్, ముగ్గురు డిఎస్‌పిలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఐజి హరికృష్ణ

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

ఆర్‌డిఒ పర్యవేక్షణ

పార్వతీపురం ఆర్‌డిఒ కె.హేమలత జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. శంబరలోని అన్ని వీధులను పరిశీలించారు. చెముడు గ్రామం వైపు వెళ్లేందుకు, వచ్చేందుకు భక్తులకు అనుకూలంగా ఉండేలా ఏర్పాటు చేసిన పైపులైన్ కాజ్‌వేను ఆమె పరిశీలించారు. అనంతరం సిసి కెమెరాల పుటేజులు పనితీరును, మెడికల్ క్యాంపులను పరిశీలించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసాదాలను మన్యం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పి.వెంకటరమణ పరిశీలించారు. అనంతరం నాణ్యతా ప్రమాణాలు, పోటులకు సంబంధించిన లైసెన్సు ధ్రువపత్రాన్ని ఇఒ రాధాకృష్ణకు అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా పరిశీలించారు. ఆహార పదార్థాల్లో ఏ విధమైన కల్తీ ఉన్నా సహించేది లేదని వ్యాపారులను హెచ్చరించారు.

కబడ్డీకి మరింత ప్రోత్సాహం

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభంలో ఎమ్‌పి బెల్లాన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్/నెల్లిమర్ల

విజయనగరం క్రీడలకు ప్రసిద్ధి అని, కబడ్డీ పితామహులు భగవాన్ దాస్ స్ఫూర్తితో క్రీడా అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 66వ అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం నెల్లిమర్ల మండలం అలుగోలు జిల్లా పరిషత్ హైస్కూలు మైదానంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. మూడు రోజులు పాటు జరగనున్న ఈ పోటీలను ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభించారు. తొలుత రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వారి నుంచి గౌరవ అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎంపి బెల్లాన మాట్లాడుతూ విద్యార్థులు విద్య, క్రీడలు రెండింటిలోనూ రాణించాలన్నారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాదరావు మాట్లాడుతూ త్వరలో మహిళా ప్రో కబడ్డీ పోటీలు నిర్వహించను న్నట్లు తెలిపారు. 21 మంది బాల బాలికలకు 21రోజులు శిక్షణ ఇస్తే దానికి తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం పోటీలను ఎమ్మెల్యే అప్పలనాయుడు ప్రారంబించారు. తొలుత విజయనగరం- కర్నూలు బాలుర జట్లు మధ్య జరిగిన పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. పోటీలకు ముందు అలుగోలు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపిపి అంబల్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు సారిక వైకుంఠం, పతివాడ సత్యన్నారాయణ, రైల్వే బోర్డు సభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

మిగులు ధాన్యాన్ని కొంటాం

ప్రాణ భద్రత కోసమే జిఒ 1 : జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నిర్ధేశించుకున్న లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు 4.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, మిగిలి వున్న ధాన్యాన్ని కూడా తప్పని సరిగా కొనుగోలు చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సభలు, సమావేశాల్లో ప్రాణ భద్రత కల్పించేందుకే జిఒ నెంబర్ 1ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయనగరం జిల్లాలో 2.64లక్షలు, పార్వతీపురం జిల్లాలో 1.86 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున ఈ ఏడాది మొత్తం 4.50లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాల్సి వుండగా 90శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని చెప్పారు. మునుపెన్నడూ లేనంతగా కొనుగోలు చేసిన 21రోజుల్లోపే బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. ఇంకా మిగిలివున్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందన్నారు. అందులో భాగంగానే ప్రత్యేక యాప్‌ను రూపొందించి, కల్లాల్లో మిగిలి వున్న ధాన్యం నిల్వల ఫోటోలను అప్‌లోడ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు విజయనగరం జిల్లాలో 48వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి సిద్ధంగా ఉన్నట్టుగా యాప్‌లో అప్‌లోడ్ చేశామని స్పష్టం చేశారు. టిడిపి నాయకుడు లోకేష్ పాదయాత్రను ఎవరు అడ్డుకోవడం లేదని, అడ్డుకోవాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికి లేదని అన్నారు. జగన్ పాదయాత్రతో లోకేష్ పాదయాత్రను పోల్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ప్రతిపక్ష నేతగా జనం సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టారని, అప్పట్లో ప్రతి జిల్లాలోనూ పాదయాత్ర జరిగిన దారి, సభలు నిర్వహించే ప్రాంతాలను స్పష్టంగా తెలియజేసామని పేర్కొన్నారు. పోలీసులు అటువంటి క్లారిటీయే అడుగుతున్నారన్నారు.

గర్భిణి శ్రావణికి ఆరోగ్య సలహాలు , సూచనలు ఇస్తున్న వైద్యసిబ్బంది (ఫైల్)

రక్తహీనతతో గర్భిణీ మృతి

ప్రజాశక్తి - కురుపాం

రక్తహీనతతో గర్భిణీ మృతి చెందిన సంఘటన మండలంలోని పి.లేవిడిలో సోమవారం చోటుచేసుకుంది. ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎం, ఆశా కార్యకర్త అందించిన వివరాలు ప్రకారం పి.లేవిడికి చెందిన ఆరిక శ్రావణి (23) 8వ నెల మొదటి వారంలో గ్రామంలో ఫ్యామిలీ పిజిషన్ కాన్సెప్ట్ నిర్వహించినప్పుడు రక్తపరీక్ష నిర్వహించగా ఏడు పాయింట్లు రక్తం ఉన్నట్టు గుర్తించారు. వెంటనే ఆమెను పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడంతో అక్కడ ఒక ప్యాకెట్ రక్తం ఎక్కించారు. ఇంకా రక్తం తక్కువగా ఉందని, బిడ్డ అడ్డంగా ఉందని, తప్పనిసరిగా ఉండాలని ఆస్పత్రిలో ఉండాలని చెప్పినా ఆమె అక్కడ ఉండకుండా స్వగ్రామానికి వచ్చేసింది. ఆదివారం సాయంత్రం నొప్పులు రావడంతో భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108 ద్వారా తీసుకువెళ్లి, మళ్లీ వచ్చేశారని, సోమవారం ఆమె ఇంటి వద్ద మృతి చెందినట్టు తెలిపారు. శ్రావణి భర్త మోహనరావు ఉపాధి కోసం విశాఖలో ఉంటున్నాడు.

ఎంపిడిఒలకు పథకాల అమలు బాధ్యత

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత మండల అభివృద్ధి అధికారులదే కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. హౌసింగ్, గ్రామీణనీటిసరఫరా, నరేగాపనులు, పంచాయతీ, రెవిన్యూ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాల లక్ష్యాల ఛేదనపై మండల అధికారులతో సోమవారం కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో అమలయ్యే సంక్షేమ పథకాలు అన్నింటిని ఎంపిడిఒలు పర్యవేక్షించాలని, వాటి అమలుకు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. పెండింగు బిల్లు చెల్లించడం జరిగిందని, నిధులకు కొరత లేదని తెలిపారు. లబ్దిదారులకు అవగాహన కల్పించి, పనులు వేగవంతం చేయాలని తెలిపారు. పిఎంజెవై కార్డులకు ఇ- కెవైసి అనుసంధానం కొన్ని మండలాలలో తక్కువగా ఉందని దీనివల్ల జిల్లా సరాసరి శాతం తక్కువగా వస్తున్నదని కావున జిల్లా సరాసరి 70 శాతం పూర్తిచేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ ద్వారా వారానికి కనీసం మూడు వేల కనెక్షన్లు లక్ష్యం పూర్తిచేయాలని తెలిపారు. నరేగా పనులకు కూలీలకు కనీస వేతనం వచ్చేలా చూడాలన్నారు. గ్రామ స్థాయిలో కొత్త పనులు గుర్తించాలని తెలిపారు. కనీస వేతనం వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు గూర్చి కొన్ని సూచనలు చేశారు. గడప గడపకు కార్యక్రమంలో చేపట్టిన పనులకు కావాల్సిన నిధులు అందుబాటులో ఉన్నాయని, చేసిన పనులకు సంబంధించిన బిల్లులను బుధవారం నాటికి అప్లోడ్ చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. జెసి ఒ.ఆనంద్ సమీక్ష నిర్వహిస్తూ రెవెన్యూ శాఖకు సంబంధించి సకాలంలో మ్యుటేషన్లు, కరెక్షన్లు సరిదిద్దాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఇ ఎంవిజి కృష్ణాజీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఒ.ప్రభాకర రావు, డిఇఒ డాక్టర్ ఎస్‌డివి రమణ, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డిపిఒ బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌కు వినతిని అందజేస్తున్న రైతులు

ఏనుగుల సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - భామిని

మండలంలోని ఘనసరా, తాలాడ, కీసర, కొసలి గ్రామానికి చెందిన 150 మంది రైతులు, ప్రజా ప్రతినిధులు పాలకొండ సబ్ కలెక్టర్ నూర్ కమర్‌కు పంటలకు రక్షణ, ఏనుగులు సమస్య పరిష్కారం చూపాలని తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. మండలంలో ఘనసరా, కీసర, కొసలి, తలడా గ్రామాలలో సుమారు 1000 ఎకరాలు రైతులు చెరకు, మొక్కజొన్న, అరటి వంటి వాణిజ్య పంటలు పండిస్తు న్నామని, గత మూడున్నర సంవత్సరాలుగా ఏటా పంట చేతికోచ్చేసమయానికి తమ పంటలను ఏనుగులు నష్టం చేస్తున్నాయన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపో తున్నారన్నారు. ఏనుగుల సమస్య పరిస్కారం కాకపోతే ప్రభుత్వమే రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించి, నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఏనుగుల దాడిలో చనిపోయిన గోపిశెట్టి చిన్నారావు కుటుంబానికి త్వరితంగా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ఆ గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలన చేస్తానని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రైతులకు సబ్ కలెక్టర్ నూర్ కమర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మజ్జి మోహన్ బాబు, కిల్లారి పాల్గుణరావు, పాపి నాయుడు, వలు రౌతు రామకృష్ణ, మాజీ ఎంపిపి భూపతి ఆనంద రావు, మన్మధ, వాడ రవణ, రైతులు పాల్గొన్నారు.

ప్రజల సమక్షంలోనే సమస్యలు పరిష్కారం

స్పందనకు 96 అర్జీలు

ప్రజాశక్తి - కలెక్టరేట్

స్పందన కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యలను వారి సమక్షంలోనే సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కరించాలని కలెక్టరు నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్‌తో కలిసి స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తోటపల్లి బ్యారేజి నిర్వాసితుడైన జియ్యమ్మవలస మండలం బల్లుభద్ర గ్రామానికి చెందిన నెక్కల అప్పలనాయుడు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కోరగా, నిధుల మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో స్పందన కార్యక్రమం ద్వారానే ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోగా స్థలం మంజూరు చేసి పట్టా ఇప్పించారని, ఎప్పటినుండో పరిష్కారం కాని తన సమస్య స్పందన కార్యక్రమం ద్వారా పరిష్కారమైందని అప్పలనాయుడు తెలిపారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

స్పందనకు 96 అర్జీలు

స్పందన కార్యక్రమంలో సామాజిక, వ్యక్తిగత సమస్యలపై 96 అర్జీలు అందజేసారు. వీటిలో కొన్ని.... గరుగుబిల్లి మండలం వల్లరిగుడబకు వెళ్లే రోడ్డు బాగోలేదని, చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డు మీద ఉన్న గుంతల్లో నీరు నిల్వ ఉండిపోతుందని అన్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని కావున ఈ సమస్యని పరిష్కారించాలని గ్రామస్తులు ఆర్.హేమప్రసాద్, ఎం.సాయి కుమార్ వినతి పత్రం అందజేశారు. అలాగే గుమ్మలక్ష్మీపురం మండలం కీసరి నుండి కేసరిగూడ వయా దిబ్బలు కూడా ప్రధాన రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ పి.ముసురు, గ్రామస్తులు కోరారు. కొమరాడ మండలం మర్కొండపుట్టికి ఆర్అండ్ ఆర్ ప్యాకేజ్‌లో మంజూరైన 49మంది నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, గృహనిర్మాణానికి బిల్లులు మంజూరు చేయాలని జి.త్రినాథం అర్జీ అందజేశారు. ఇదే గ్రామంలోని నిర్వాసితులకు ఇచ్చి ఇళ్లస్థల మధ్యలో సర్వేనెంబర్176-2ఎ గల 22 సెంట్లు సత్యనారాయణ స్వామి ఆలయ స్థలం అన్యాక్రాంతం జరగకుండా చూడాలని జె.గౌరీ నాయుడు, ఇతరులు దరఖాస్తు అందజేశారు. కురుపాం మండలం జరడకు రోడ్డు సౌకర్యం లేక బస్సులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్డు బాగు చేయాలని, ఇదే పంచాయతీలోని 9 గ్రామాల్లో పిఎంవై ఇళ్ల స్థలం కోసం రూ.5వేలు బ్యాంక్ ఖాతాలో జమ చేశారని, కానీ పునాదులు బిల్లులు రూ.35 వేల రూపాయలు ఇంతవరకు మంజూరు చేయలేదని గ్రామ సర్పంచ్ వి.జ్యోతి, ఎ.రమేష్ వినతి పత్రం అందజేశారు. గరుగుబిల్లి మండలం పోలినాయుడువలసకు చెందిన జి.సంధ్య కిరాణా షాపు ఏర్పాటు చేసుకొనుటకు గాను సబ్సిడీ రుణం మంజూరు చేయాలని కోరారు. కురుపాం మండలం సీతంపేటకు చెందిన ఎన్.శ్రీదేవి జగనన్న ఇల్లు స్థలం మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. గరుగుబిల్లి మండలం కొట్నాయుడువలసకు చెందిన కె.లక్ష్మి తన భూమి వివరాలను వెబ్ ల్యాండ్ లో నమోదు చేయాలని కోరారు. సాలూరుకు చెందిన బి.హైమావతి జగనన్న విద్యా దీవెన డబ్బులు జమ కాలేదని ఫిర్యాదు చేశారు. పార్వతీపురం మండలం చిన్న బొండపల్లికి చెందిన బి.అప్పలనరసమ్మ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. బందలుప్పికి చెందిన జె.ప్రేమ్ కుమార్,జె.సుధీర్ జి. అశోక్ జి.శేఖర్ జి.శోభన్ బాబు జి.ప్రశాంత్ ఎం.సుధాకర్ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరారు. స్పందన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'యువగళం'కు మద్దతుగా టిడిపి ర్యాలీ

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలతో ఉన్నారని, వారి గొంతును బలంగా ప్రజల్లో వినిపించడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల మద్దతు పూర్తిగా ఉందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. పాదయాత్రకు మద్దతుగా సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులుతో కలిసి పట్టణంలో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిధులను దారిమళ్లించడమే కాకుండా అణగారిన కులాలకు చెందిన దాదాపు 27 సంక్షేమ పథకాలకు మంగళం పాడి ప్రభుత్వం వారికి తీరని ద్రోహం చేస్తుందని, అలాగే ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్ అని చెప్పి ఇప్పుడు దాని ఊసేలేదని అన్నారు. డిఎస్‌సి ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులకు పనిభారాన్ని పెంచి, విద్యావిధానాన్ని భ్రష్టు పట్టించారని, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఎలాగూ చేయలేక, ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేశారని అన్నారు. యువగళం పాదయాత్రలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అడుగడుగున చర్చలు ఉంటాయని భయపడుతూ ముఖ్యమంత్రి ఈ యాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా యాత్ర కొనసాగుతుందని అన్నారు. అనంతరం నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ డి.శ్రీదేవి, నాయకులు జి.వెంకటనాయుడు, ఉదయభాను, దొగ్గ మోహన్, కోల వెంకటరావు, జాగాన రవికుమార్, ధనుంజయ, కౌన్సిలర్లు గౌరినాయుడు, టి.వెంకటరావు, తెలుగుయువత నాయకులు సిరిపు భాస్కరరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాలూరులో పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

పార్వతీపురంలో బైక్ ర్యాలీ చేస్తున్న టిడిపి నాయకులు

యువగళం జయప్రదం చేయాలని పూజలు

సాలూరు: టిడిపి యువనేత నారా లోకేష్ ఈనెల 27నుంచి పాదయాత్ర చేపట్టనున్న సందర్భంగా సోమవారం టిడిపి నాయకులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జి.సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్ దేవ్ ఆధ్వర్యాన శివాలయంలో లోకేష్ ఆరోగ్యంగా వుండాలని కోరుతూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, నాయకులు ఎం.శ్యాం, ఎం.సూర్యనారాయణ పాల్గొన్నారు.

పాలకొండ రూరల్ : నారా లోకేష్ అంటే వైసిపి నేతలకు భయం పట్టుకుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను అడ్డుకోలేదని గుర్తుచేశారు. ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైందని, ఏ ఒక్కరు కూడా క్షేమంగా లేరని అన్నారు. రానున్న రోజులు టిడిపిదే అధికారమన్నారు. ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, నాయకులు గంటా సంతోష్ కుమార్, వెన్నపు శ్రీనివాసరావు తదితరులున్నారు. అంతకుముందు లోకేష్ జన్మదినం సందర్భంగా కోటదుర్గమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

బీమా అందజేత

పాలకొండ : పట్టణంలోని 18వ వార్డుకు చెందిన కె.అప్పలరావు ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి సోమవారం సచివాలయం వద్ద 18వ వార్డు కౌన్సిలర్ కిల్లారి మోహనరావు చేతులమీదుగా మృతుని భార్య సూర్యకుమారికు వైఎస్ఆర్ బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా పేదలకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 16వవార్డు కౌన్సిలర్ కడగల రమణ, వెల్ఫేర్ కార్యదర్శి వాసు ఉన్నారు.

25న అప్రెంటీస్ షిప్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

సీతంపేట : ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 25న బుధవారం అప్రంటిషిప్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ టివి గిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ ఉత్తీర్ణత పొందిన, పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థిని, విద్యార్థులు తప్పక హాజరు కావాలని అన్నారు. హైదరాబాద్‌లో గల మేధా సెర్వో ప్రైవేట్ లిమిటెడ్‌లో ఫిట్టర్/వెల్డర్/ఎలక్ట్రీషియన్/ఎలక్ట్రానిక్ మెకానిక్ విభాగాల్లో ఈ అప్రంటిషిప్ జరుగుతుందన్నారు. ఫిట్టర్-90, ఎలక్ట్రీషియన్-70, ఎలక్ట్రానిక్ మెకానిక్-30 ఖాళీలున్నాయన్నారు. రూ.13,500 స్టయిఫండ్ ఇస్తారన్నారు. అభ్యర్థి వయస్సు 25ఏళ్ళ లోపు వారై ఉండాలన్నారు. సంబంధిత సర్టిఫికెట్లతో పాటు రాత పరీక్ష ఉంటుందని, ఇందులో 50శాతం మార్కులు వచ్చిన వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9440323843, 9390063881, 9948582309 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించండి

సీతంపేట : తమ సమస్యలు పరిష్కరించాలని పలువురు గిరిజనులు స్పందన కార్యక్రమంలో వినతులు సమర్పించారు. సోమవారం స్థానిక ఐటిడిఎలో స్పందన కార్యక్రమం ఎపిఒ రోశిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 34 వినతులు

వినతులు స్వీకరిస్తున్న ఎపిఒ రోశిరెడ్డి

వచ్చాయి. బత్తిలికి చెందిన శైలజ కుట్టుమిషన్ ఇప్పించాలని కోరారు. కోడిమానుగూడకు చెందిన బుడ్డయ్య పైప్ లైన్ మంజూరు చేయాలని కోరారు. వలగజ్జికి చెందిన భారతమ్మ వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని విన్నవించారు. లింగాపురానికి చెందిన పోలయ్య గ్రావెల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. కుడ్డపల్లికి చెందిన సరోజిని టర్పన్లు మంజూరు చేయాలని విన్నవించారు. పెదరామకు చెందిన పార్వతి కెజిబివి పాఠశాలలో ఆయా పోస్ట్ ఇప్పించాలని విన్నవించారు. పులిగుమ్మికి చెందిన దుర్గారావు కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని, ఎం ఎల్ పురానికి చెందిన కృష్ణారావు సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో సిడిపిఒ రంగలక్ష్మి ఎఇడబ్ల్యుఒ, మంగళిని ఒఎస్‌డి యుగంధర్, జెఇలు వెంకటేష్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక హద్దులు నిర్ధారించండి

కురుపాం : తమ ఆధీనంలో ఉన్న శ్మశాన వాటిక హద్దులను నిర్ధారించాలని స్థానిక మేజర్ పంచాయతీ కురుపాం పరిధిలో నివాస ముంటున్న మంతినివలసకు చెందిన గదబ కులస్తులు సోమవారం తహశీల్దార్ ఆర్.రమేష్‌కుమార్‌కు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, మేజర్

తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న గ్రామస్తులు

పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ఆదిల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా తమ ఆధీనంలో ఉన్నటువంటి శ్మశాన వాటిక హద్దులను నిర్ధారించి సంపూర్ణ హక్కు పత్రం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వంజరాపు కృష్ణ, మంతినివలస గ్రామస్తులు పాల్గొన్నారు.

గడపగడపకు పనులపై ఎంపిపికి వినతి

కురుపాం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుమ్మ సచివాలయం పరిధిలో ఏగులవాడ పంచాయతీకి మంజూరైన పనుల గురించి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి శెట్టి పద్మావతికి ఏగులవాడ సర్పంచ్, గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీకి మంజూరైన పనులు, సమస్యలు ఉన్న అన్ని గ్రామాలకు సర్దుబాటు చేసేలా పనుల అంచనాలు వేయాలని ఎంపిపికి వినతిని అందజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి కె.విజయ కాంత, సచివాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో చిరుధాన్యాల వేడుకలు

సీతంపేట : మండలంలోని పెదరామ, దేవనపురం రైతు భరోసా కేంద్రాల్లో 2023 సంవత్సరం అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొండ వ్యవసాయ శాఖ ఎడి రత్నకుమారి మాట్లాడుతూ పెదరామ, దేవనపురంలో మిల్లెట్ మిషన్‌గా ఎంపిక చేసినట్టు తెలిపారు. రాగి విత్తనాలు రైతులకు సరఫరా చేశారు. విత్తన శుద్ధి, కాలిబాటలు చేయడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి తెలిపారు. రైతుల సమస్యలు ఉంటే రైతు భరోసా కేంద్రాల్లో పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.తిలక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు అమలుపై సమీక్ష

పార్వతీపురం రూరల్ : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగన్నాథం అధ్యక్షతన సోమవారం ఆయన కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్యాధికారులతో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ సుకుమార్ బాబు కంటి వెలుగు కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాన్ని ఇంకా ముందుకు సాగి పూర్తి అవడానికి సూచనలు చేశారు. డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలులో మన మన్యం జిల్లా ప్రథమ స్థానం సాధించిందనిన్నారు. ఇప్పటి వరకు 60 ఏళ్లు దాటిన లక్షా ఆరు వేల మందికి గానూ ఇప్పటి వరకు 65,851 మందికి నేత్ర పరీక్షలు జరిపి 62.02శాతం తో ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యాధికారులను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్యాధికారి జీరు నగేష్‌రెడ్డి, జిల్లాలో పనిచేస్తున్న నేత్రవైద్యాధికారులు పాల్గొన్నారు.

రహదారి భద్రతకు పాధాన్యత

ర్యాలీలో మాట్లాడుతున్న సిఐ ప్రసాద్

సాలూరు : వాహన చోదకులు రహదారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జెవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ కోరారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18నుంచి 24 వరకు వాహన చోదకులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో పట్టణంలోని ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపడం వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మైనర్ బాలురు, బాలికలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన చోదకులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇతర పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎంవిఐ ప్రసాద్ చెప్పారు. కార్యక్రమంలో ఎఎంవిఐలు జి.సత్యనారాయణ, ఎ.వరప్రసాద్, ఆర్టీసీ డిపో డిఎం భాస్కరరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ ట్రాఫిక్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు

భామిని : రాష్ట్ర వ్యాప్తంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఇందులో భాగంగా ఎంపిపిఎస్ బత్తిలి(అర్)లో విధులు నిర్వహిస్తున్న మీసాల ప్రఫుల్ కుమార్‌కు కొత్తూరు మండలం బలద పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి లభించింది.

రూ. 40 వేల చెక్కు అందజేత

వీరఘట్టం : మండలం తేట్టంగి గ్రామానికి చెందిన వండాన పావనికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి స్థానిక ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి రూ. 40వేల చెక్కును సోమవారం అందజేశారు. పావని గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాలకొండ ఏఎంసి ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు, పరిశినాయుడు ,చిన్నమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ జీవితం విద్యార్థులకు మార్గదర్శకం

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

నేతాజీ సుభాస్ చంద్రబోస్ జీవితం విద్యార్థులకు మార్గదర్శమని వెంకంపేట ఎంపియుపి పాఠశాల హెచ్ఎం జి.పరాంకుశంనాయుడు తెలిపారు. నేతాజీ జయంతి సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం, సహచర ఉపాధ్యాయులు

గుమ్మలక్ష్మీపురం: నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయుడు

మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాడిన వారిలో సుభాష్ చంద్రబోస్ ఒకరని గర్వంగా చెప్పుకోవచ్చని అన్నారు. "మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అని చెప్పిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన బోస్ సివిల్ సర్వీస్‌లో ఉద్యోగం పొంది దేశం కోసం ఉద్యోగాన్ని కూడా తుణప్రాయంగా విడిచిపెట్టారన్నారు. బ్రిటీష్ గవర్నమెంట్ లాంటి క్రూరమైన ప్రభుత్వం కోసం పనిచేయడం సరికాదని చాటి చెప్పారన్నారు. దేశం కోసం జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. బోస్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సైన్యాధినేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను మండలంలోని మూలిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సేవలను విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సామల సింహాచలం వివరించారు.

వీరఘట్టం: మండలంలోని సుభాష్ చంద్రబోస్ జయంతి

వీరఘట్టం: నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు, యువకులు

వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నడుకూరులో జనసేన నాయకులు ఎం.పుండరీకం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింత గోవర్ధన్నాయుడు, గోవింద, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు..

రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగు రైతు సంఘం అధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తి విమర్శించారు. మండలంలోని చినమేరంగిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం రైతులు పండగ ముందే అమ్మకానికి సిద్ధం చేశారని సేకరణ నిలిపివేయడంతో ఎక్కడ ధాన్యం అక్కడే ఉండిపోయాయని అన్నారు. దీంతో రైతుల ఇబ్బందులు వర్ణణాతీతమని అన్నారు. వేలాది రూపాయలు పెట్టి పండించిన పంట నిలిచిపోవడం ధాన్యం సేకరణలో కూడా మిల్లర్ల దోపిడీతో అదనంగా 5 కేజీల వరకు రైతులు నష్టపోతున్నారని, అధికారులు దీన్ని పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఈ ఏడాది పంటలు బాగా పడడంతో ఎకరాకు 30 బస్తాలు దాటి వచ్చాయని అన్నారు. మిల్లర్ల దోపిడీ వల్ల ఎకరాకు మూడు వేల రూపాయలు వరకు రైతులు నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం బస్తాలు కల్లాల్లో ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మండలంలో ఏనుగుల సంచారం ఉండటంతో ఎప్పుడు వచ్చి తమ ధాన్యాన్ని పాడుచేస్తాయేమోనన్న ఆందోళనను రైతులు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు నిలిపి వేయడంవల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన రైతులు చెందుతున్నారని అన్నారు. ట్రాన్స్‌పోర్టు, హమాలీలు చార్జీలు, బస్తాల డబ్బులు కూడా ప్రభుత్వం రైతులకు చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు డొంకాడ రామకృష్ణ, దాసరి నాగభూషణరావు, ద్వారపురెడ్డి స్వామి నాయుడు, రెడ్డి బలరామస్వామి నాయుడు, పల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' సద్వినియోగం

ప్రజాశక్తి -గరుగుబిల్లి , పార్వతీపురం రూరల్

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు కోరారు. సోమవారం ఆయన మండలంలో కొంకిడివరంలో వైద్యాధికారి డాక్టర్ పిఎ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన ఆరోగ్య తనిఖీలను, రక్త పరీక్షలను పరిశీలించారు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరఘట్టం: మండలంలోని చిట్టపూడివలసలో సోమవారం 104 ఆధ్వర్యంలో

వృద్ధులతో మాట్లాడుతున్న జగన్మోహన్‌రావు

ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారిని ఎస్.తనూజ చంటి పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధిగ్రస్తులకు తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ విజిటర్ నవోనమ్మా, ఎఎన్ఎం పైడితల్లి, ఎమ్‌హెచ్ పి పల్లవి, టెక్నీషియన్ దినేష్, ఆశా కార్యకర్తలు 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో జిల్లాలోని పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జియ్యమ్మవలస : లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి కురుపాం నియోజకవర్గ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. యువ గళం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న లోకేష్ సేవలు పార్టీకి ఎల్లప్పుడు ఉండాలనీ ఈ సందర్భంగా శత్రు చర్ల అన్నారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, పల్ల రాంబాబు, జోగి భుజంగరావు, లంక గోపాలం ఉన్నారు

బలిజిపేట: నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి



గుమ్మలక్ష్మీపురం: వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

కార్యాలయంలో ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించారు. నారా లోకేష్ తలపెట్టే పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

కురుపాం : స్థానిక టిడిపి కార్యాలయం వద్దనారా లోకేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండల కన్వీనర్ కె.వి. కొండయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కిమిడి రామరాజు, నందివాడ కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలను గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కురుపాం నియోజకవర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం ఈనెల 27 నుంచి నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రలో యువత, నిరుద్యోగులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అండగా నిలవాలన్నారు. వైసిపి ఎన్ని కుతంత్రాలు పన్నినా లోకేష్ పాదయాత్రను అడ్డుకోలేరని అన్నారు. యువత, మహిళలు టిడిపి

జియ్యమ్మవలస: కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి

నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు నాయకులు వెంపటాపు భారతి, కద్రక కళావతి, జానకి, అడ్డాకుల నరేష్,సొంటేన రాజేష్, చిన్నారావు తదితరులు ఉన్నారు.

గుమ్మలక్ష్మీపురం : గిరిజన బతుకులు బాగుపడాలంటే టిడిపిని గెలిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని కురుపాం నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు బిడ్డిక పద్మావతి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఇరిడి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిడ్డిక కొండలరావు, నాగు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉగాదికి నిర్మాణాలు పూర్తి

పాలకొండ : ఇంటి నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి కావాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ యందవ రాధాకుమారి అన్నారు. సోమవారం పట్టణంలోని గారమ్మ కాలనీ సచివాలయం పరిధిలో హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులందరూ ముందుకు వచ్చి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడు మాట్లాడుతూ పేదలకు ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఎంతో సహకరిస్తుందని, దానిని ప్రతిఒక్కరు గ్రహించాలన్నారు. నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావు మాట్లాడుతూ గృహనిర్మాణ లబ్ధిదారులందరూ తమకు సహకరించాలన్నారు. ప్రభుత్వం కాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ మాధవరావు, వెల్ఫేర్ల అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాధాకుమారి

లక్ష్మీపురంలో గడపగడపకు..

ప్రజాశక్తి- సీతానగరం

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే మరోసారి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని



లబ్ధిదారునుకు బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలపల్లి సత్యవతి, వైస్ సర్పంచ్ వై వెంకటనాయుడు, ఎంపిటిసి టి పార్వతమ్మ, నాయకులు చప్ప సురేష్, పి. రాము, చప్ప అప్పలనాయుడు, జెడ్‌పిటిసి మామిడి బాబ్జీ, వైస్ ఎంపిపి తొడబంటి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, బలగ శ్రీరాములు నాయుడు, నాయకులు పోల ఈశ్వర నారాయణ, టి వెంకట అప్పల నాయుడు, ఎన్ రామకృష్ణ, కె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరి : కమిషనర్

ప్రజాశక్తి- పాలకొండ

ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సామంచి సర్వేశ్వరరావు అన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేదం పూర్తిగా అమలుకై తోపుడుబండ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కాయగూరల వర్తకులు, స్ట్రీట్ వెండర్స్, చికెన్ సెంటర్లు, వివిధ రకాల వ్యాపారులతో నగరపంచాయతీ ప్రాంగణంలో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. పట్టణంలో కచ్చితంగా ప్లాస్టిక్ బ్యాన్‌ను పాటిస్తున్న వ్యాపారులను, ప్రజలను అభినందించారు. ప్లాస్టిక్ కవర్లు ఇక్కడ అమ్మబడవు అనే బోర్డును ప్రతి షాపు వద్ద వ్యాపారులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం పట్టణంలో కొంతవరకు ప్లాస్టిక్ వాడుక కనిపిస్తున్నందున ప్రజారోగ్య దృష్ట్యా, పర్యావరణ పరిరక్షణ కోసం శతశాతం ప్లాస్టిక్ నిషేదం అమలుకై పట్టణములో ప్రతి షాపు టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో ముమ్మరంగా

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సర్వేశ్వరరావు

తనిఖీ నిర్వహిస్తామన్నారు. 120 మైక్రాన్ల లోపు మందం కలిగిన నిషేదిత ప్లాస్టిక్, సింగిల్ యూజ్ కై వినియోగించే ప్లాస్టిక్ ఇయర్ బడ్స్, బెలూన్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, చెంచాలు, ట్రేలు, ప్లాస్టిక్ ఆహ్వాన పత్రాలు వంటివి వాడినా అమ్మినా జరిమానా విధిస్తామన్నారు. ఈ నెల 26 నుంచి పట్టణంలో ఫ్లెక్సీ, బ్యానర్ల వాడకం కూడా నిషేధిస్తున్నామన్నారు.

మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

మేలైన వ్యవసాయ పద్ధతులు (జిఎపి) క్లస్టర్ శిక్షణా కార్యక్రమలో సోమవారం మండలంలోని ఆర్.వెంకంపేటలో క్లస్టర్ వారీగా రైతులకు మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంట్రీ పాయింట్ ఆక్టివిటీని నిర్వహించారు. ఇందులో భాగంగా విచక్షణా రహితంగా పురుగు మందులు వాడటం మంచిది కాదని, మోతాదు కంటే ఎక్కువగా వినియోగించడం వల్ల పండించిన పంట రసాయనాలతో కూడి ఉంటుందని కాబట్టి పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంలో భాగమైన వేప కషాయం వంటి వాటిని వాడుతూ నివారణా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపరాల పంటలు పూర్తి సాగు విధానాలను, అందులోని మెళుకువలను వివరించారు. పొలం పరిసరాల విశ్లేషణలో భాగంగా అపరాలు పంటలకు అనువైన భూమి, దానికి ఉండే నీటి వనరులు, అందులో ఉండే వివిధ రకాల మిత్ర,

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి అవినాష్

శత్రు పురుగులు, ఆ పొలం చుట్టూ ఉన్న వాతావరణం తదితర అంశాలను వివరించారు. మిత్ర పురుగులు, వాటి వల్ల కలిగే లాభాలు, వాటి రక్షణా చర్యలు గురించి చర్చించారు. మొక్కల ఆరోగ్య పరిస్థితులను ఎలా గమనించాలి, మొక్కలో ఏదైనా పోషక లోపాలు ఉన్నాయా, తెగుళ్ల ఉన్నాయా వంటి తదితర విషయాలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేయండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

జిల్లాలో గల గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు తెప్పించాలని కలెక్టర్‌ను జనసేన నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలిసి జిల్లాలోని గిరిశిఖర, గిరిజన ప్రాంతాల్లోని రహదారులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు సదుపాయం లేక అత్యవసర వైద్యం అందక, అభివృద్ధికి నోచుకోక జిల్లాలో అనేక గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరానున్నాయని అన్నారు. రోడ్లు వేస్తేనే అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని గుర్తించాలని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నిధులను, అలాగే రిమోట్ ఏరియా ప్రోగ్రాం (ఆర్ఐఎడిపి) నిధులను తెప్పించి జిల్లాలోని గిరిజన, గిరిశిఖరగిరి ప్రాంతాల గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాల విభజన అనంతరం ఆ నిధులు జిల్లాకు ఆగిపోయినట్లు తెలిసిందన్నారు. అలాగే గ్రామాల మధ్య లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫీడర్ అంబులెన్సులు విషయంలో మోనిటరింగ్ గాడిలో పెట్టాలన్నారు. జిల్లాలోని పూసునంది, జిమేసు, బెడ్డ, జొప్పంగి, తేగల పాడు, కుంతేసు, తినుకు, బద్దిడి, గూనకల్లు, గొర్లిమ, జిండా, కేరంగి మిలియ కంచురు, శతాభి, కొటియా గ్రామాలు, గంజాయి భద్ర, దూళి భద్ర, మారయ్యపాడు, ఒడ్రుబంగి, శికరపాయ, కొండ బిన్నుడి, వాడబాయి, వామాసి, అడ్డంగి, జంగిడిభద్ర తదితర గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. గిరి ప్రాంతాలకు రోడ్డు సదుపాయం కల్పించి, డోలీలు బాధల నుండి గిరిజనులను విముక్తులను చేసి గిరిజన అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ నిధులు తప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జనసేన నాయకులు వి.దాలినాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు : సిపిఎం

సాలూరు రూరల్ : వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, పేదలకు ఇచ్చే కరెంటు సబ్సిడీ కొనసాగించాలని, విద్యుత్‌ఛార్జీలు పెంచే యోచనను మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తూరులో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టాలనే ఆలోచన చేస్తుందని, ఇది సరికాదన్నారు. కేంద్రం చెప్పిందే తడవుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు విద్యుత్తు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు పూనుకుంటుందన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గు చేటన్నారు. కేంద్రానికి రాష్ట్రం ఊడికం చేస్తుందనడానికి ఈ చర్యలే తార్కాణమని అన్నారు. పేదలకు ఇచ్చే ఉచిత విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ భారాలు వేయొద్దని కోరారు. రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని చివర గింజ వరకు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, రైతులపై భారాలు వేయొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చింత జోగయ్య, ఎస్.గంగయ్య, గమ్మెల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

సీతానగరం మండలం చల్లంనాయుడువలసకు చెందిన చంద్ర సోమేశ్వరరావు అనే యువకుడు సోమవారం ఉదయం తన ఇంట్లో పురుగులు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్పందించిన స్థానికులు 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. తాగుడుకు బానిసైన యువకునికి తాగొద్దంటూ తల్లి తీవ్రంగా దూషించడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు యువకుడు అవుట్ పోస్ట్ పోలీసులకు తెలిపాడు.

చికిత్స పొందుతున్న సోమేశ్వరరావు